

స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండీ.. బానిస భావాలు కలిగిన వ్యక్తికన్నా స్వతంత్ర భావాలున్న బానిస వెయ్యిరెట్లు మేలు

- డాక్టర్ బీఆర్.అంబేద్కర్


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 63 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (10-10-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## బోయ సామాజిక వర్గం సమస్యలపై విస్తృత స్థాయి సమావేశం



**అమరావతి, (జనస్వరం) :** రాయలసీమ జిల్లాల్లో ఎక్కువగా ఉన్న బోయ / వాల్మీకి కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చాయని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆ సామాజిక వర్గం అభివృద్ధితో పాటు వారిని విద్యాపరంగా, రాజకీయపరంగా ముందుకు తీసుకు వెళ్ళేందుకు ఎలాంటి నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలి అనే అంశంపై పవన్ కల్యాణ్ ఆలోచన చేస్తున్నారని చెప్పారు. బుధవారం ఉదయం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ప్రతినిధులు నాదెండ్ల మనోహర్ ని కలసి తమ సమస్యలను వివరించి వినతి పత్రం అందించారు. వాల్మీకి, బోయ, బేదర, నిషాద ఇలా పలు పేర్లతో ఉన్న వాల్మీకి బోయ సామాజికవర్గం దశాబ్దాల నుంచి అణచివేతకు గురవుతోందనీ, విద్య, ఉద్యోగపరంగా ఎదగలేకపోతున్నామని సంఘం ప్రతిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీల్లో తమ కులాలను చేర్చాలనే డిమాండ్ పై గత ప్రభుత్వంగానీ,

మిగతా 2లో...

# తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే జనసేన పార్టీ ఏర్పాటు

- రాజకీయాల్లోకి ఒక కొత్త తరాన్ని తీసుకురావాలన్న ఆలోచనకు రూపమే జనసేన
- దాష్టికం, దౌర్జన్యం, అవినీతి జనసేన పార్టీ వర్గ శత్రువులు
- ప్రజా సంక్షేమ కోసం కలసి వచ్చే పార్టీలతోనే ప్రయాణం
- కులాల రొచ్చు గురించి మాట్లాడితే రెచ్చగొడుతున్నాననుకోవద్దు
- సామాజిక రుగ్మతను బాగు చేసే సోషల్ డాక్టర్ గా స్వీకరించండి
- రెండు కులాలు కొట్టుకోవడం వల్ల ఏపీ అభివృద్ధి కుంటుపడింది
- విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కి అభివృద్ధి అవసరం
- అందుకే అక్కడ దృష్టి సారించాలి
- జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక కార్యకర్తల సమావేశంలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్

హైదరాబాద్, (జనస్వరం) : ప్రజా సంక్షేమ కోసం కలసి వచ్చే వారితోనే తన రాజకీయ ప్రస్థానం కొసాగుతుందని, ఆ క్రమంలో ఎలాంటి పదవి ఆశించనని జనసేన పార్టీ అధ్యకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. డబ్బుతో తనకు పని లేదన్నారు. సిని మాల ద్వారా వచ్చే డబ్బు చాలని, ప్రజల్ని దోచుకునే పాపపు సొమ్ము అవసరం లేదన్నారు. దాష్టికం, పౌర్జన్యం, అవినీతి అనే వర్గ శత్రవుల మీద జనసేన పార్టీ పోరాటం కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాట స్ఫూర్తితోనే జనసేన పార్టీని స్థాపించానన్నారు. శనివారం హైదరాబాద్ శివారు మొయినాబాద్ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్లో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. తెలంగాణ లోని ఉమ్మడి పది జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన క్రియాశీలక కార్యకర్తలనుద్దేశించి పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.



**తెలంగాణ గడ్డకు రుణగ్రస్తుడిని**

ఈ తెలంగాణ గడ్డకు నేను రుణగ్రస్తుడిని. మీ స్ఫూర్తి, పోరాటమే నన్ను ఇక్కడి వరకు తీసుకువచ్చాయి. తెలంగాణ రాష్ట్ర ప్రజల పోరాటం అద్భుతం, అమోఘం. మార్పు కోసం, ఉనికి కోసం, అభివృద్ధి కోసం, ఆత్మగౌరవం కోసం జరిపిన పోరాటంలో ఎంతో మంది తెలంగాణ బిడ్డలు ప్రాణాలు కోల్పోయారు.

మిగతా 5లో...


రైతుల పక్షాన పోరాటం చేస్తే అరెస్టు చేయడం ఏమిటి ? 3లో

రైతులకు అండగా జనసేన పార్టీ 4లో

రోడ్లు వేయండి... సారూ..! 5లో

గిరిజనుల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తా 6లో


## ముఖ్యమంత్రి సభకు రాకపోతే పథకాలు నిలిపివేస్తారా?

- ఇంటికి ఒకరు సభకు రావాలని బెదిరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు
- ప్రజల విశ్వాసం కోల్పోయారు కాబట్టే బరి తెగించి బెదిరింపులకు దిగుతున్నారు
- పెన్షన్లు, రేషన్ కార్డులు తొలగింపుపై ఒంగోలు వేదికగా ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి
- జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్



**ఒంగోలు, (జనస్వరం) :** ఒంగోలులో ముఖ్యమంత్రి నిర్వహించే సభకు ఇంటికి ఒకరు చొప్పున ఖచ్చితంగా హాజరు కావాలని ప్రభుత్వ ఉద్యోగులే బెదిరింపులకు దిగుతుండటం వైసీపీ

మిగతా 2లో...

## కన్నబాబు మీకు ఎమ్మెల్యేగా భిక్ష పెట్టింది పవన్ కళ్యాణ్ అని మరిచావా ??

### పిఠాపురం జనసేన ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి



**పిఠాపురం (జనస్వరం) :** మాకినీడి శేషు కుమారి మాట్లాడుతూ పవన్ అంటే ఒక బ్రాండ్.. పవన్ అంటే ఒక ప్రభంజనం.. పవన్ అంటే ఒక వ్యసనం. ఇది ఆంధ్రా ప్రజల్లో పవన్ కళ్యాణ్‌కి ఉన్న అభిమానం. అలాంటి వ్యక్తిపై కొన్ని రోజులుగా అధికార పార్టీ నాయకులు, మంత్రులు బురద జల్లుతున్న అంశం మీద మాకినీడి శేషుకుమారి ఖండించారు. రాజమండ్రిలో జరిగిన శ్రమదానం కార్యక్రమం విజయవంతం అయింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాదరణ చూసిన అధికార నేతలు భయందోళన చెంది ఏ మాట్లాడుతున్నారో తెలియడం లేదని, పవన్ కల్యాణ్ కుల రాజకీయాలు చేస్తున్నారు అన్న వ్యాఖ్యపై మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడటం హాస్యాస్పదం. కాకినాడ రూరల్ లో కాపు ఓటింగ్ కు ఆశపడి కుల కుంపటితో నెగ్గిన కన్నబాబు పవన్ కళ్యాణ్‌ని

మిగతా 2లో...

## పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

- సుప్రీంకోర్టు ఆదేశాలను అణగ దొక్కుతున్న అధికారులు
- స్థానిక స్వపరిపాలన వ్యవస్థ దిగజారుతున్న వైనం
- ప్రజా పాలన అంటే ప్రజలకు అన్యాయం చేయడమా!
- పంచాయతీ కార్యదర్శిని ఎస్ గోపిని వెంటనే సస్పెండ్ చేయాలి:
- మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలిసి వినతి పత్రం అందజేత
- జనసేన నేత డాక్టర్ యుగంధర్ పొన్న



మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## బోయ సామాజిక వర్గం సమస్యలపై విస్తృత స్థాయి సమావేశం

ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంగానీ చిత్తశుద్ధితో స్పందించలేదని తెలిపారు. పొరుగున ఉన్న కర్ణాటకలో ఎస్టీల్లోనే ఉన్నామని చెప్పారు.నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "వెనకబాటుతనంతో ఉన్న వాల్మీకి బోయ సామాజికవర్గం సమస్యలపై జనసేన పార్టీ సమగ్రంగా చర్చిస్తుంది. క్షేత్ర స్థాయి నుంచి ఈ అంశంపై అధ్యయనం చేసి వీరికి న్యాయం జరిగేలా చూస్తాం. సంఘం ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను పవన్ కళ్యాణ్‌కి తెలియచేస్తాం. త్వరలో పవన్ కళ్యాణ్ తో వీరి సమస్యలపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తాం" అన్నారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా జనసేన నాయకులు ఎన్.మల్లప్ప, ఏపీ వాల్మీకి బోయ సంఘం ఉపాధ్యక్షులు బి.క్రాంతి నాయుడు, ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు రాకపోతే పథకాలు నిలిపివేస్తారా?

నిరంకుశత్వాన్ని తెలియచేస్తోందని జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పేర్కొన్నారు. సీఎం సభకు రాకపోతే పెన్షన్, రేషన్ కార్డు, ఇతర స్కీముల నుంచి వచ్చే లబ్ధి తొలగిస్తామని హెచ్చరించడం వైసీపీ ప్రభుత్వ దిగజారుడుతనాన్ని తెలియచేస్తోంది. జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను బతిమాలి, ముద్దులుపెట్టుకొని అధికారంలోకి వచ్చాక తన నిజ స్వరూపాన్ని చూపిస్తున్నారు. పాదయాత్రలోను, ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఇచ్చిన హామీలను గాలి కొదిలేసి నవ రత్నాలను కూడా అరకొరగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. ఆయన ఒంగోలులో నిర్వహించే సభకు ఎవరూ హాజరయ్యే పరిస్థితి లేదనే విషయం జిల్లా మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డికి అర్థం అయింది. అందుకే అందరికీ ఫోనులు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. మంత్రి, ఆయన అనుచరులు కడప ఫ్యాక్షనిజాన్నే ప్రకాశం జిల్లాలోను అమలు చేస్తున్నారు.

**- పేపర్ మిల్లు పోయే.. పోర్టు పోయే..**

ముఖ్యమంత్రికి దమ్ము ఉంటే ఒంగోలు వేదికగా పెన్షన్లు ఎందుకు రద్దు చేస్తున్నారు? రేషన్ కార్డులు ఎందుకు తొలగిస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. అవ్వాతాతలను, దివ్యాంగులను, వితంతువులను మోసం చేస్తూ - వారికిచ్చే పెన్షన్లోనే చెత్త పన్ను మినహాయించుకొంటున్నారు. ఇంతకంటే దౌర్భాగ్యపు పాలన ఎక్కడా ఉండదు. ఈ వైసీపీ ప్రభుత్వం ప్రకాశం జిల్లాకు ఇప్పటి వరకూ ఏమి చేసింది? ఏ అభివృద్ధి ప్రాజెక్టును తెచ్చిందో చెప్పాలి? ప్రకాశం జిల్లాకు రావాల్సిన అంతర్జాతీయ స్థాయి పేపర్ మిల్లు జగన్ రెడ్డి ప్రభుత్వం తీరుకీ, వాటాల కోసం చేసిన బెదిరింపులకు భయపడి మహారాష్ట్రకు వెళ్లిపోయింది. రామాయపట్నం పోర్టు ఎటు పోయింది? అసలు ఇక్కడ పోర్టు ఎప్పటికీ వస్తుందో కూడా అర్థం కానీ పరిస్థితి ఉంది. వెలిగొండ ప్రాజెక్టు గురించి ఈ ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా ప్రజలకు ఏమి సమాధానం చెబుతారు. ప్రభుత్వ తీరుతో జిల్లా రైతాంగం దిక్కు తోచకుండా ఉంది. వరి సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోయింది. వైసీపీ ప్రభుత్వం చేతకాని పాలన.. అంతులేని అవినీతి మూలంగా - రైతులు, పేదలు, వృద్ధులు, యువకులు, విద్యార్థులు, వ్యాపారులు నుంచి పారిశ్రామికవేత్తలు వరకు ఇబ్బందులుపడుతూనే ఉన్నారు. ప్రజల్లో అసంతృప్తి ఉంది కాబట్టే ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతోంది.

## కన్నబాబు మీకు ఎమ్మెల్యేగా భిక్ష పెట్టింది పవన్ కళ్యాణ్ అని మరిచావా ??

విమర్శించే స్థాయి కాదని హెచ్చరించారు. వెల్లంపల్లి మాట్లాడే ముందు 2019 ఎలక్షన్ ముందు పవన్ కళ్యాణ్ వారి దగ్గర టిక్కెట్ కోసం చేతులు నలుపుకుంటూ తిరిగిన తీరును మర్చిపోకూడదని ఆరోజు మా అధినేతను కాకా పట్టి, ఈ రోజు అధికార పంచనచేరి కాకమ్మ కబుర్లు చెప్పడం తగదన్నారు. 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీలో ఉంటాడో తెలియని వెలంపల్లి ఈవిధంగా మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు పవన్ కళ్యాణ్ రెండు చోట్ల ఓడిపోయారు రెండుచోట్ల ఓడిపోయారు అంటున్నారు పెండెం దొరబాబు ఓటమి తెలియకుండానే ఉన్నారా ? ఇదే నాజీవితం ఇదే నా చివరి అవకాశం ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ప్రజలు కాళ్ళు పట్టుకున్న రోజులు మర్చిపోయారన్నారు. పిఠాపురం అభివృద్ధి చేయడం చేత కాలేదు గాని విమర్శలు చేతవుతున్నాయని అడిగేవారు లేరు కదా అని ఇష్టం వచ్చినట్లుగా విమర్శలకు దిగితే జనసైనికుల తడాఖా చూపిస్తామని హెచ్చరించారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు సకాలంలో ఇవ్వకపోతే ఎలా..?

**- వృద్ధాప్యంలో వారి వైద్యం ఖర్చులకీ ఇబ్బందులే**

**- ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి**

**- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్**



**హైదరాబాద్, (జనస్వరం) :** ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు సకాలంలో చెల్లించలేకపోవడం ప్రభుత్వానికి లోపించిన ఆర్థిక క్రమశిక్షణను తెలియచేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు వస్తాయనే మాటను మరచిపోయే పరిస్థితిని తీసుకువచ్చారని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఎప్పుడు జీతాలు, పెన్షన్లు వస్తాయో తెలియదు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ గాడి తప్పడమే కారణమన్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్లు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. దశాబ్దాల పాటు సర్వీసు చేశాక విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలనుకొంటారని, వృద్ధాప్యంలో వారికి వైద్య ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయని తెలియజేశారు. ఆ ఖర్చులకు పెన్షన్ డబ్బులే ఆధారమన్నారు. వాటిని కూడా సకాలంలో ఇవ్వకపోతే మానసికంగా వేదనకు లోనవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కష్టాలు తనకు తెలుసు అని, జీతం మీద, పెన్షన్ తోను ఆత్మాభిమానంతో జీవిస్తారని అన్నారు. తన తండ్రి ప్రభుత్వ సర్వీసు నుంచి రిటైరయ్యారని, ఆయన ఎంత ఆత్మాభిమానంతో ఉండేవారో చూసినవాణ్ణి అని తెలిపారు. ఉద్యోగులు తమకు వచ్చే జీతాన్ని ప్రణాళికతో ఖర్చు చేసుకొంటారన్నారు. బ్యాంక్ లోన్ల వాయిదాలు, పిల్లల చదువుల ఖర్చులు, వైద్య అవసరాలు... ఎన్నో ఉంటాయి. నిర్దేశిత సమయానికి జీతం ఇవ్వకపోతే ఎంత కాలం వారు చేబదుళ్లతో నెట్టుకు రావాలి? పోలీసు శాఖవారు నిరంతరం డ్యూటీలో ఉంటారన్నారు. వారి సరెండర్ లీవులకు రావాల్సిన సొమ్ములు కూడా ఇవ్వడం లేదని, పోలీసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నా దృష్టికి రావడంతోనే అనంతపురం జిల్లా కొత్త చెరువు సభలో ప్రస్తావించానని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటి వరకూ 1 డీఏలు బకాయిపడింది. పీఆర్సీ అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి నెలా వచ్చే ఆదాయం గత ఆర్థిక సంవత్సరం కంటే పెరిగిందని లెక్కలు చెబుతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్వహణలో భాగమైన జీతభత్యాల చెల్లింపులు కూడా చేయడం లేదంటే ప్రభుత్వ ఆదాయం ఎటుపోతోంది? ప్రతి నెలా తెస్తున్న అప్పులు ఏమైపోతున్నాయి? అని ప్రశ్నించారు.

## విద్యుత్ బిల్లుల పెంపుపై త్వరలో ఉద్యమం

**- వీర మహిళల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ**

**- దుర్మార్గమైన పాలనను తరిమికొట్టే శక్తి మహిళలకే ఉంది**

**- దిశ చట్టం తెచ్చామని చెప్పినా... అరాచకాలు ఆగడం లేదు**

**- తాడేపల్లి బాధితురాలికి ఈ రోజుకీ న్యాయం చేయలేకపోయారు**

**- జనసేన వేసిన ప్రతి కమిటీలో మహిళలకు ప్రాధాన్యం**

**- ప్రకాశం జిల్లా జనసేన వీరమహిళల సమావేశంలో పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్**

**ఒంగోలు, (జనస్వరం) :** విద్యుత్ బిల్లుల పెంపుపై జనసేన పార్టీ త్వరలోనే ఉద్యమం చేయనుందని, ఈ ఉద్యమాన్ని వీర మహిళలే ముందుండి తీసుకు వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. రోడ్ల సమస్యపై ఎలాంటి స్పందన వచ్చింది... దానికి మించి ఈ ఉద్యమం ఉండబోతుందని చెప్పారు. నాలుగు గోడల మధ్య కాగితాలకే పరిమితమైన పాలన కంటే.. సమస్యలపై స్పందించే సామాన్యుల గొంతు చాలా బలమైనదని అన్నారు. శనివారం సాయంత్రం ప్రకాశం జిల్లా వీర మహిళలతో ఒంగోలులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "రాష్ట్రంలో కరెంటు బిల్లుల మోత మోగుతోంది. ప్రభుత్వం బకాయిపడ్డ రూ. 6వేల కోట్లు తీర్చడానికి ప్రజలపై ట్రూ అప్ ఛార్జీల పేరుతో భారం మోపుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ప్రభుత్వం అదనంగా వసూలు చేస్తున్న ఛార్జీలను వెంటనే నిలిపివేయాలి. లేకపోతే మహిళ ద్వారే కరెంటు ఛార్జీలపై ఉద్యమం చేస్తాం.

**మార్పు చూసి భయపడుతున్నారు**

రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతోంది. దాడులు, దౌర్జన్యాలకు అంతులేకుండా పోతోంది. ప్రజలు నమ్మి 151 మంది శాసనసభ్యులను గెలిపిస్తే వారి నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా పాలన సాగుతోంది. పాదయాత్ర సమయంలో జగన్ రెడ్డి మహిళ సాధికారిత, అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అని చెప్పి కబుర్లు చెప్పి హామీలు ఇచ్చారు. పాదయాత్రలో ముద్దులు పెట్టారు. దానిని చూసి అందరూ నిజమని నమ్మి ఓట్లేశారు. ఈ రోజు ఆ నమ్మకం ఏమైంది? మార్పు మొదలైంది. ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది. అందుకే మనల్ని చూసి అధికారపార్టీ నాయకులు చిన్న పార్టీ అని, ఒక్కరు కూడా గెలవలేరు అని అంటున్నారు. కానీ లోలోపల మాత్రం మనల్ని చూసి భయపడుతున్నారు. పోలీసు యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి మనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు.

**చెత్తపై ఛార్జీలు ఏంటి?**

సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే జగన్ రెడ్డికి చిత్తశుద్ధితోపాటు పాలనాదక్షత ఉండాలి. చెత్త సేకరణకు ఆటోలు కొని, వాటిపై బొమ్మలు వేసుకుంటే సరిపోదు. ఇంటింటికి వెళ్లి వాటిని సేకరించే మెకానిజం కావాలి. భారతదేశంలోనే మొట్ట మొదట సారి తెనాలి మున్సిపాలిటీలో తడి చెత్త, పొడి చెత్త కాన్సెప్ట్ తీసుకొచ్చింది నా హయాంలోనే. ఇంటింటికి రెండు బకెట్లు ఇచ్చి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించే వాళ్లం. కానీ ఇప్పుడు చెత్త సేకరణకు కూడా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. అప్పుడు - రావాలి జగన్ కావాలి జగన్ అన్న వాళ్లంతా ఇప్పుడు - మారాలి జగన్ అంటూ మాట్లాడుకుంటున్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి కేవలం సంక్షేమ పథకాల ద్వారే పాలన సాగించేద్దాం అంటే జరిగే పరిస్థితి కాదని ముఖ్యమంత్రి తెలుసుకోవాలి.

**యువతకు భవిష్యత్తుపై భయం పట్టుకుంది**

గత రెండున్నరేళ్లుగా పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి రాకపోవడంతో యువత భవిష్యత్తుపై భయం పెట్టుకుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు. ఈ మధ్య పక్క రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాట్లాడిన మాటలు నాకు చాలా బాధ కలిగించింది. నల్గొండలో ఒక్క ఎకరం అమ్మితే ప్రకాశం జిల్లాలో ఆరు ఎకరాలు కొనొచ్చు అని మాట్లాడారు. అంతకన్నా దౌర్భాగ్య పరిస్థితి ఇంకేమైనా ఉందా? భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయింది. అదే పదేళ్ల క్రితం ప్రకాశం జిల్లాలో ఒక్క ఎకరం అమ్మితే తెలంగాణలో ఏ ప్రాంతంలోనైనా 10 ఎకరాలు కొనుక్కోగలిగే వాళ్లం. ఇది చూడటానికి మనం ఓటు వేసింది.

మిగతా 6లో...

# పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్వేటినగరం, (జనస్వరం) : కార్వేటినగరం మండలం ఆర్కెవిబి పేట గ్రామపంచాయతీ, ఇందిరా కాలనీ వాస్తవ్యులు పి సంపూర్ణయ్యకు గత సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఐడి నెంబర్ 848777162 లో పెన్షన్ ఇచ్చారు. ఈ డబ్బు స్థానిక పంచాయతీ కార్యదర్శి జీతం నుంచి మూడు నెలలు ఇవ్వడం జరిగింది. తన తప్పు లేకపోతే అర్హుడైన సంపూర్ణయ్యకు ఎందుకు ఇచ్చారు? తన సొంత డబ్బులు ఇవ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది? అర్హుడైన సంపూర్ణయ్యకు ఎందుకు పెన్షన్ ఆపారు? ఈ విషయమై జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలిసి వినతి పత్రం అందించారు. గతంలో ఇదే విషయమై పది సార్లు గ్రామస్తులు పది సార్లు కలిసి వినతి పత్రం సమర్పించారు. అయినా కూడా ఎటువంటి స్పందన లేదు. స్పందనకు కూడా సమాధానం లేదు. స్పందన లేని ఈ స్పందన కార్యక్రమాలు ఎందుకు? ఎవరిని ఉద్ధరించడానికని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కారకులైన విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎస్ గోపిని విధుల నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అధికారులు అనగా తొక్కుతున్నారని, స్థానిక స్వపరిపాలన వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా అధికారులు పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన అంటే ప్రజలకు అన్యాయం చేయడమా అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఉసురు పాటి విజయ్, నియోజకవర్గ సమన్వయకర్త మెదవాడ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన పోరాటం చేస్తే అరెస్టు చేయడం ఏమిటి ?

## జనసేన నాయకులు అనుకుల రమేష్



**అత్తిలి, (జనస్వరం) :** గులాబ్ తుఫాను ప్రభావం వలన కురిసిన భారీ వర్షాల వలన తణుకు నియోజకవర్గంలోని వయ్యేరు కాలువ ఉద్ధృతంగా ప్రవహించటం వలన నీట మునిగిన పంట పొలాలను పరిశీలించేందుకు వచ్చిన జనసేన నాయకులను పోలీసు వారు అరెస్టు చేయడం దారుణమని అనుకూల రమేష్ అన్నారు. రైతుల పక్షాన పోరాడితే అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు వెన్నుదన్నుగా తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఉంటుందని తెలియపరచటం జరిగింది. జనసేన పార్టీ తరపున గెలిచిన తిరపతిపురం గ్రామ సర్పంచ్ కాండూరి లీల మణికంఠతో పాటుగా తిరపతిపురం, ఉరదాళ్ళపాలెం, బల్లిపాడు జనసేన నాయకులు కార్యకర్తలు రైతులతో ముంపు ప్రాంతాలలో పర్యటించి వారి తరుపున ప్రభుత్వం పై పోరాడి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కలిగే వరకూ పోరాడతామని తెలియచేశారు. అత్తిలి మండలం తిరుపతిపురం గ్రామంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన పొట్ట దశ ఉన్న పంట పొలాలు పూర్తిగా మునిగి పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ సాయం కింద రూ.25000 నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ రైతులు తరుపున డిమాండ్ చేయడం జరిగింది. అలాగే వయ్యేరు కాలువ తిరపతిపురం ఆరుదలకోడు కొత్త గేట్లు కాలువ వైపుకు పెట్టాలని, పశువులకు పశుగ్రాసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరుపతిపురం గ్రామానికి విచ్చేసిన స్థానిక శాసన సభ్యులు గ్రామ ప్రెసిడెంట్ రైతులు రమేష్ జనసైనికులు అందరూ కలిసి వినతి పత్రం అందజేయడానికి వెళ్లగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది. పోలీస్ వారు అనుకుల రమేష్‌ని తిరుపతి పురం ప్రెసిడెంట్‌ని అరెస్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెళ్లికానుక వెంటనే ఇవ్వాలి

## జనసేన నాయకులు గోగన ఆదిశేషు



బాపట్ల, (జనస్వరం) : బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఇద్దరు దివ్యాంగులు ఒక దివ్యాంగులు ఒక మంచి వారు పెళ్లి చేసుకున్నట్లయితే, పెళ్లి కానుక ఒకటిన్నర లక్ష ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం 15 రోజులు ముందుగానే ఆన్లైన్ లో అప్లై చేసుకునే అని చెప్పి ఉన్నారు. ఇంతవరకు కూడా ఆన్లైన్ ఓపెన్ కాలేదు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా ఇంతవరకు ఈ ఒక హామీలు నెరవేర్చలేదు. వెంటనే దివ్యాంగులకు పెళ్లి కానుక ఇవ్వాలని జనసేన పార్టీ దివ్యాంగుల జన సైనికుడు గోగన ఆదిశేషు రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగుల నాయకులు కంది వెంకటరెడ్డి, గంటా నాగమల్లేశ్వరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త అమ్మవారి సేవలో పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్టినగర్ లో వెలసిన నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో బాలాత్రిపురసుందరిదేవి రూపంలో అమ్మవారిని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ జనసేన పార్టీ నాయకులతో కలిసి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాలక మండలి ప్రెసిడెంట్ లింగిపిల్ల.అప్పారావు, సెక్రటరీ మరుపిల్ల. హనుమంతరావు, కోశాధికారి పిళ్ళ.శ్రీనివాస్, కమిటీ సభ్యులు మహేష్ ని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించిన అనంతరం ఆలయ ప్రాంగణం లో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అర్బన్ నాయకులు, ధార్మిక సేవ మండలి సభ్యులు కొరగంజి రమణ, వేవిన నాగరాజు, తమ్మిన రఘు, శివరామకృష్ణ, దుర్గా రాణి, బొట్ట సాయి, మూర్తి, కొండ, పొట్నూరి శ్రీను, సోమశేఖర్, నూకరాజు, వెంకటేష్, మహేష్ పాల్గొన్నారు.

# ఆత్మకూరులో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభం



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరులో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని, జిల్లా నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఉయ్యాల ప్రవీణ్, బొబ్బేపల్లి సురేష్, జనసేన పార్టీ వీరమహిళలు కోలా విజయ లక్ష్మి, ఇంద్రా రెడ్డి, శిరీష రెడ్డి, అనిత నియోజకవర్గ జన సైనికులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో జనసైనికులు ఎంతో ఉత్సాహంతో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులందరూ ఆత్మకూరు నియోజకవర్గ ప్రధాన సమస్యలైన చుక్కల భూముల సమస్య, నియోజకవర్గంలో పూర్తి కాకుండా నిలిచిపోయిన పలు ప్రాజెక్టులైన, ఆనం సంజీవరెడ్డి ఎత్తిపోతల పథకం, సంగం బ్యారేజీ, నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గము, సోమశిల జలాశయం మరమ్మతులు, సమగ్ర సోమశిల అమలు ద్వారా నియోజకవర్గంలోని చెరువులు అన్నింటికీ సోమశిల నీరు అందించే సమగ్ర సోమశిల పథకం, చేయాలని మరియు నియోజకవర్గ యువత ఉపాధి అకాశాలు మెరుగు పరిచే విధంగా పారిశ్రామికీకరణ చేపట్టాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# అగంతకులపై చర్యలు తీసుకోవాలి

## పిఠాపురం జనసేన నాయకులు



పిఠాపురం, (జనస్వరం) : పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ అక్టోబర్ 6వ తారీఖున రాత్రి కొంతమంది ఆగంతకులు బ్లేడుతో కట్ చేసి, చించివేయడం జరిగింది. ప్రశాంతంగా అన్నదమ్ముల్లా కలిసి ఉండే మేము ఇటువంటి సంఘటన వల్ల మా కందరాడ గ్రామంలో లేనిపోని మనస్పర్ధలు, గొడవలు పెట్టుకునే పరిస్థితులు వస్తున్నాయి. ఇటువంటి సంఘటనలు మళ్ళీ మరెక్కడా జరగకుండా చూడవలసిందిగా కోరుతూ పిఠాపురం జనసేన పార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి ఆదేశాల మేరకు రూరల్ ఎస్.ఐ జగన్మోహన్‌కి, పిఠాపురం సి.ఐ వైఆర్‌కే శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఠాపురం రూరల్ జెడ్పిటిసి అభ్యర్ధి వూట ఆదివిష్ణు (నాని బాబు) రూరల్ మండల అధ్యక్షురాలు తోలేటి శిరీష, ఎంపీటీసీ పిల్లా దినేష్, ఉపాధ్యక్షులు వాకపల్లి సూర్య ప్రకాష్, యాండ్రపు శ్రీనివాస్, ఎంపిటిసి అభ్యర్థి రామిశెట్టి సూరిబాబు, కందా సోమరాజు, మేళం బాబి, పిల్లా శివ, శివ నాగు, తూము నాని, రామకృష్ణ,సేమ్మంగి శివ, సతీష్,సేమ్మంగి శివ, దశమి పట్టాభి, కొండపల్లి శివ, గంజి గోవిందరాజు, ప్రసాద్, రామకృష్ణ, సూరి, శ్రీ రాజ్, కొనమంచిలి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ అభ్యర్థులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెదురుకుప్పం, (జనస్వరం) :** పచ్చికాపల్లం గ్రామంలో నిరు పేద రమేష్ ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు యుగంధర్ పొన్న మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజేసారు. నిరు పేదలకు జనసేన పార్టీ అన్ని వేళలా అండగా నిలబతుందని తెలిపారు. అలాగే కుటుంబానికి చేదోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కూడా మేలు చేయడంలో జనసేన ముందుంటుందని తెలిపారు. చిన్న వయసులోనే చనిపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ తరపున కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కోలారు వెంకటేష్, సమన్వయ కర్త రాఘవ, కార్వేటి నగరం, వెదురు కుప్పం మండల అధ్యక్షులు శోభన్ బాబు, పురుషోత్తం, నాయకులు రాజేష్, సూర్య, పవన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర జనసేన ఆలయ పరిరక్షణ కమిటీల ఏర్పాటు

## నియామక పత్రాలను అందించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు



**విశాఖపట్నం (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదే శాల మేరకు గురువారం ఆలయ పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. మాధవధార వుడా కాలనీలోని పార్టీ ఉత్తరాంధ్ర కార్యాలయంలో కొత్త కమిటీ సభ్యులను నియమించి ఉత్తర్వులను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి సత్య, టి.శివశంకర్, నాయకులు భాస్కర్‌ల చేతు ల మీదుగా అందజేశారు. సింహాచలం దేవస్థానం, వన్‌టౌన్ కనక మహాలక్ష్మి తదితర మందిరాలకు కమిటీ సభ్యులను నియమించారు. ఒక్కో మందిరానికి ఒక్కొక్కరినీ షాడో కమిటీల పేరుతో నియామక పత్రాలు అందించారు. ఆలయాలకు సంబంధించిన నిబంధనలకు వ్యతి రేకంగా చర్యలు, లొసుగులపై ఈ కమిటీలు పోరాడనున్నాయి. కమిటీ సభ్యులంతా బాధ్యతలకు లోబడి పనిచేయాలని నాయకులు సూచించారు.

# జియో టవర్ నిర్మాణం ఆపాలి



**విశాఖపట్నం, (జనస్వరం) :** విశాఖ మున్సిపల్ పరిధిలోని హిమాచల్ నగర్‌లో కొత్తగా జియో టవర్ నిర్మించడానికి ప్రభుత్వం నుంచి సదరు యాజమాన్యం అనుమతులు తీసుకున్నారు. అయితే ఆ ప్రాంతం లో జియో టవర్ ఉండటం వల్ల తమకు ఇబ్బందులు ఎదురు అవుతాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ టవర్ నిర్మించడం వలన అనారోగ్య బారిన పడే అవకాశం ఉందని, మరొకచోటకి తరలించాలని కోరారు. ఈ విషయాన్ని స్థానిక పశ్చిమ నియోజకవర్గ నాయకుడు పీలా రామకృష్ణ వద్దకు తీసుకువచ్చారు. ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వ అధికారులకు తెలియజేసారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్

- దేవాదాయ శాఖ మంత్రి చేసే అవినీతి కార్యక్రమాలు వల్లే దసరాలో ప్రతి ఏడాది దుర్గ గుడి పై అపశృతులు జరుగుతున్నాయి.
- దసరా ఉత్సవాలు కి ఒక రోజు ముందు అంతరాలయంలో కరెంట్ షాక్ తగిలి ఎలక్ట్రీషియన్ మృతి చెందడం బాధాకరం.
- ఉచిత దర్శనానికి వచ్చే భక్తులకు అనేకచోట్ల ఇంతవరకు పట్టాలు వేయలేదు ఉచిత దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించరా డబ్బున్నవారికే అన్ని సౌకర్యాలు కల్పిస్తారా?
- మామిడి తోరణాలు అలంకారానికి కూడా అమ్మ నేర్చుకోలేదా అధికారులకు సిగ్గుందా?



**విజయవాడ, (జనస్వరం) :** దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే.ఎల్ టెక్నికల్ శానిటేషన్ విభాగం అక్రమంగా 18 నెలల నుంచి కొనసాగిస్తూ నేడు మరల దసరా ఉత్సవానికి రోజుకు 400 మంది చొప్పున ఈ పది రోజులకి 20 లక్షల రూపాయల అక్రమ కాంట్రాక్ట్ కట్టబెట్టడం ఎందుకు వేరే ఎవరికైనా ఇవ్వచ్చు కదా అని ప్రశ్నించారు. కెఎల్ టెక్నికల్ మీద అంత ప్రేమ ఎందుకు? మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజి ఈఓ సురేష్ బాబు బినామీల సంస్థ అనా? అని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి చేసే అవినీతి కార్యక్రమాలు వల్లే దసరాలో ప్రతి ఏడాది దుర్గ గుడి పై అపశృతులు జరుగుతున్నాయని, దసరా ఉత్సవాలుకి ఒక రోజు ముందు అంతరాలయంలో కరెంట్ షాక్ తగిలి ఎలక్ట్రీషియన్ మృతి చెందడం బాధాకరమని, అవధూత స్వామి ని దర్శించు కోకుండా కొండపై మూసివేసినందున ఈ ఘటన జరిగిందని, దుర్గ గుడిపై అందరూ చర్చించుకుంటున్నారని, దీనికి కారణం ఈఈ భాస్కర్ అని, ఆయన వ్యక్తిగత స్వార్థం కోసం పండితులను స్థపతులును సంప్రదించకుండా ఇటువంటి నిర్ణయాలు చేస్తున్నారని, ఉచిత దర్శనానికి వచ్చే భక్తులకు అనేకచోట్ల ఇంతవరకు పట్టాలు వేయలేదు ఉచిత దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించరా డబ్బున్నవారికే అన్ని సౌకర్యాలు కల్పిస్తారని, ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సామాన్య భక్తులను కొండపైకి తీసుకువచ్చేలాగా చర్యలు తీసుకోవాలి. వీవీఐపీల కార్లను, ప్రైవేటు వ్యక్తుల కార్లను కొండపైకి అనుమతించడం వల్ల అనేక ఇబ్బందులు వస్తాయని, మామిడి తోరణాలు అలంకారానికి కూడా అమ్మ నోచుకోలేదా అని, దసరా ఉత్సవాల శోభ కోసం ఇంత వరకు మామిడితోరణాలు అలంకరించకపోవడం పై వీరికి అమ్మ పై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని, కాంట్రాక్టర్లు దోచుకు పెట్టడం పై ఉన్న శ్రద్ధ అమ్మకు మామిడితోరణాలు కట్టించడం పై మాత్రమే అధికారులకు లేదని, కే.ఎల్ టెక్నికల్ శానిటేషన్ విభాగం అక్రమంగా 18 నెలల నుంచి కొనసాగిస్తూ నేడు మరల దసరా ఉత్సవానికి రోజుకు 400 మంది చొప్పున ఈ పది రోజులకి 20 లక్షల రూపాయల అక్రమ కాంట్రాక్ట్ కట్టబెట్టడం ఎందుకు వేరే ఎవరికైనా ఇవ్వచ్చు కదా కెఎల్ టెక్నికల్ మీద అంత ప్రేమ ఎందుకు అని? మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజి ఈఓ సురేష్ బాబు బినామీల సంస్థ అనా? అని,బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్టర్, అమ్మవారికి మొబైల్ క్యాంటీన్ కాంట్రాక్ట్ పాడి 50 లక్షల రూపాయలు చెల్లించకుండా ఎగ్గొట్టిన ఈ జొన్నలగడ్డ రమేష్ కుమార్ అనే కాంట్రాక్టర్, దసరా ఉత్సవానికి వచ్చే అధికారులకు ఉచితంగా వండి ఇవ్వగలరా అని, పచారీ సరుకుల అన్నీ దేవస్థానం వారు ఇస్తారు ఇతను ఉచితంగా వండి వార్చి ఇవ్వడం వెనక కుట్ర ఉందని, పచారి సరుకులు కొట్టయడానికి ఇదంతా అని, ఎన్ని లక్షల రూపాయలు పోతాయో అని, మల్లాది విష్ణు ఈ జొన్నలగడ్డ రమేష్ కుమార్ ని సిఫార్ చేస్తూ లేఖఇచ్చారు అదే చేత్తో 68 లక్షల రూపాయలు చెల్లించమని కూడా తమరు ఒక లేఖ జారీ చేసి అమ్మవారికి నష్టం రాకుండా చేయగలరని, టెండర్లు పిలిచి తర్వాత ఉచిత డ్రామా ఏంటి 50 లక్షల రూపాయలు ఎగ్గొట్టి కాజేసేందుకు ఇదొక పన్నాగం ఎమ్మెల్యే మల్లాది విష్ణు దీనిపై సమాధానం చెప్పాలి.

కలెక్టర్ నివాస్ పోలీస్ కమిషనర్ బత్తిని శ్రీనివాస్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ సమన్వయంతో సమర్థవంతంగా దసరా ఉత్సవాలు నిర్వహించాలని కోరుతున్నామన్నారు. సామాన్య భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి శంకర్, జనసేన నాయకులు మరుపిళ్ళ చిన్న రావు, పీ.శ్రీను, నూకరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా జనసేన పార్టీ

## జనసేన నాయకులు అనుకుల రమేశ్



**తణుకు (జనస్వరం) :** నియోజకవర్గం అత్తిలి మండలం, తిరుపతి పురం వద్ద వయ్యేరు కాలువ పొంగడం వలన సుమారు 800 ఎకరాలు మునిగిపోయి వరి పంట మొత్తం కుళ్ళిపోయి రైతులు బాధపడుతున్న తరుణంలో జనసేన పార్టీ తరపున పోరాటానికి సిద్ధమవుతుందని జనసేన నాయకులు అనుకుల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కారుమూరి పుట్టినరోజు వేడుకల్లో సగభాగం పెట్టినా అక్కడ స్లూయిజ్ నిర్మాణం పూర్తవుతుందని, అట్టి కాని పక్షంలో మా పోరాటం మొదలవుతుందని హెచ్చరించారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణ సాయం కింద రూ. 25వేలు అందచేయాలని, అలాగే పశువులకు గ్రాసం ఏర్పాటు చేయాలని లేకుంటే మేము రైతుల తరపున పోరాటం చేస్తామన్నారు.

# అర్హులైన రైతులకు రైతు భరోసా సొమ్ము జమ కావడం లేదు

## తక్షణమే అర్హుల జాబితాలో చేర్చాలని నర్సీపట్నం జనసేన నాయకులు డిమాండ్



**నర్సీపట్నం, (జనస్వరం) :** జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం సమన్వయకర్త రాజనా వీర సూర్య చంద్ర సమక్షంలో మల్లాడి శ్రీను, బైన మురళి ఆధ్వర్యంలో నాతవరం మండలం రైతు భరోసా కేంద్రం వద్ద ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య చంద్ర మాట్లాడుతూ పీఎం కిసాన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి రైతు భరోసా అర్హుల జాబితాలో కొత్తగా రైతు పాసుపుస్తకాల చేసుకున్నటువంటి రైతులు ఇబ్బంది గురవుతున్నారని గడిచిన ఆరు నెలలుగా వాలంటీర్, సచివాలయాలు, మండల వ్యవసాయ శాఖ అధికారి చుట్టూ తిరిగినా సరే రైతు భరోసా డబ్బులు జమ కావడం లేదంటూ అర్హుల జాబితాలో మా పేర్లు ఉండటం లేదంటూ రైతులు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది. రైతుల పక్షాన పోరాటం చేస్తుందని, మండల వ్యవసాయ శాఖ అధికారి గారి వద్దకు వెళ్తే, ఆమె సమయంకు ఆఫీసుకు రావటం లేదు సరి కదా అక్కడ ఉన్న ఉద్యోగులు సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని, రైతులు పెట్టిన పెట్టుబడి సాయం కింద ప్రభుత్వాలు ఇస్తా ఉంటే క్రింది స్థాయి ఉద్యోగులు మాత్రం అనర్హులను, అర్హులుగా చేసే క్రమంలో రైతులకు అన్యాయం చేస్తున్నారని, కొత్తగా భూమి కొనుక్కున్న వారైనా, తల్లిదండ్రుల ఆస్తి నుంచి వచ్చిన వారైనా, గిఫ్ట్ గా తీసుకున్న వారైనా సరే వీరందరూ కూడా పెట్టుబడి సాయం కింద వచ్చే డబ్బులు కోసం సచివాలయం చుట్టూ తిరుగుతున్న, గడిచిన ఆరు నెలలుగా పని జరగడం లేదంటూన్నారు. జనసేన పార్టీ మద్దతుతో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తక్షణమే అధికారులు స్పందించి అర్హులైన రైతులు ఎవరైతే ఉన్నారో వారందరికీ కూడా అర్హుల జాబితాలో చేరే విధంగా ప్రయత్నించాలి. అలా చేయని పక్షంలో జిల్లా కలెక్టర్ గారికి మరియు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టును ఆశ్రయిస్తాం అంటూ రైతుల తరపున జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు తదితురులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

## ఎమ్మిగనూరు జనసేన నాయకుల డిమాండ్



**ఎమ్మిగనూరు (జనస్వరం) :** జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక 30వ వార్డు చెన్నకేశవ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, రాష్ట్ర చేనేత వికాస్ కార్యదర్శి రవి ప్రకాష్‌లు మాట్లాడుతూ చెన్నకేశవ కాలనీలో డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు. తేలికపాటి వర్షానికే కాలనీ జలమయం అవుతుందని దీనివల్ల కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చెన్నకేశవ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల్ని పరిష్కరించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, వినయ్, రమేష్, యువరాజ్, ప్రసాద్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీతోనే కులాల ఐక్యత

## అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకే ఈశ్వరయ్య



**అనంతపురం (జనస్వరం) :** రాయలసీమ ముఖ్యంగా అనంత జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన వాల్మీకి, బోయలు గత కొన్ని దశాబ్దాలుగా అణిచివేతకు గురవుతున్నారు. ప్రస్తుతం వైసిపీ, గత టిడిపి ప్రభుత్వాలు వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తుండడంతో అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారు. వాల్మీకి బోయలు అభివృద్ధి చెందాలంటే అది జనసేన తో మాత్రమే సాధ్యమవుతుందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకే ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక శాతం బోయలు, వాల్మీకులు నేటికి ఆర్థిక సామాజిక పరంగా తీవ్ర వెనకబాటుకు గురయ్యారన్నారు. అధికార వైసిపి కానీ, గత టిడిపి ప్రభుత్వంలో కానీ వాల్మీకులు, బోయలకు ఆశించిన స్థాయి లో రాజకీయ పదవులు రాలేదన్నారు. కేవలం ఒకటి రెండు కుటుంబాలకు ప్రధాన పదవులు ఇవ్వడం, అక్కడక్కడ చిన్న చితక పదవులు కట్టబెట్టి యావత్ బోయ సామాజిక వర్గాన్ని ఉద్ధరించిన్నట్టుగా ప్రచారం చేసుకోవడం మినహా వారికి ఎలాంటి మేలు చేసిన దాఖలాలు లేవన్నారు. వాల్మీకులు బోయలు అభివృద్ధి చెందాలంటే అందుకు పవన్ కళ్యాణ్ లాంటి చిత్తశుద్ధి పారదర్శకత కలిగిన నేతల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. గ్రామస్థాయి నుంచి విద్య, వైద్య, ఉపాధి, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించే విధంగా ప్రణాళిక ఉండాలన్నారు. ఈ రెండు పార్టీలు అంత చిత్తశుద్ధి కనబరచలేదు. 'అన్ని వర్గాల అభివృద్ధి అభ్యున్నతి కాంక్షించే జనసేనాని పవన్ కళ్యాణ్ నేతృత్వంలో వాల్మీకి బోయలతో పాటు బీసీలలోని అనేక సామాజిక వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పిస్తామన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ సారథ్యంలో త్వరలోనే ఆయావర్గాలతో సమావేశం నిర్వహించి సమస్య మూలాలను అధ్యయనం చేసి వారి అభ్యున్నతికి పాటు పడతామని అన్నారు. రాష్ట్రంలో కులాల ఐక్యత కేవలం జనసేన పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని అంకె ఈశ్వర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే జనసేన పార్టీ ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

ఆ బిడ్డల ఆత్మకు శాంతి చేకూరాలి. తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే జనసేన పార్టీని స్థాపించాను. ఒక దేశ సంపద నదులు కాదు. అరణ్యాలు కాదు కలల ఖనిజులతో చేసిన యువత, పాత తరానికి కథ అవసరం అయినప్పుడే కొత్త తరం తాలూకు విలువ తెలుస్తుంది. డబ్బు, వారసత్వంతో పని లేకుండా ఒక కొత్త తరాన్ని రాజకీయాల్లోకి తీసుకురావాలన్న ప్రయత్నమే ఈ రోజు జనసేన పార్టీని మీ ముందు ఉంచింది. ఒక సామాజిక మార్పు కోసం, ఒక కొత్త తరాన్ని మేల్కొల్పాలంటే చాలా కష్ట సాధ్యమైన పని. ఎంతో ప్రసవ వేదనతో గాని అది సాధ్యపడదు. అలా ఓ కొత్త తరాన్ని మేల్కొల్పడం కోసం మొదలు పెట్టిన జనసేన పార్టీ ప్రయాణం కేవలం యువత, వీర మహిళలు ఇచ్చిన గుండె ధైర్యంతో ఏడు వసంతాలు పూర్తి చేసుకుంది. చాలా మంది ప్రపంచం మారాలి. సమాజం మారాలి అని ఆలోచిస్తూ ఉంటారు. అలా మారాలి అంటే మనమే ముందుకు రావాలి. ఏదో ఒకటి చేయాలి. చేసిన క్రియ ద్వారా ఒక అనుభవం రావాలి. రాజకీయాల్లోకి రాకముందు సినిమాల్లో మార్షల్ ఆర్ట్స్, కిక్ బాక్సింగ్ లాంటి పవర్ ఫీట్స్ చేసి వాడిని. ముందుగా వాటిని ఎలా చేయాలి అని ఆలోచిస్తున్న సమయంలో.. శిక్షకులు ప్రయత్నం చేస్తేనే ఎలా చేయాలో అర్థం అవుతుందని చెప్పారు. అడుగు పడితే తప్ప అనుభవం రాదు. కూర్చుని సమాజంలో మార్పు రావాలి. రాజకీయాల్లో మార్పు రావాలి. అలా ఉండాలి. ఇలా ఉండాలి అని ఆలోచన చేస్తే మార్పు రాదు. ముందుకు దూకాలి. నేను రాజకీయాల్లోకి వచ్చే సమయంలో ఎలాంటి ఆలోచనా చేయలేదు. తలకాయ ఎగిరిపోతుందా? ఓడిపోతామా? గెలుస్తామా ఇవన్నీ తెలియదు. ఏడుస్తున్న ప్రజల కన్నీరు తుడవగలమా. లేదా? అన్న ఆలోచనతో మాత్రమే ముందడుగు వేశా, అవసరం అయితే ఈ ప్రస్థానంలో దెబ్బ తినాలి. రక్తం చిందించాల్సి ఉంటుంది. అప్పుడే ఏం చేయాలో అర్థం అవుతుంది. నేను రాజకీయాల్లోకి వచ్చే సమయంలో అంతా నన్ను భయపెట్టారు. 2009 ఓటమి తర్వాత ఎన్ని సార్లు వస్తారు అని ప్రశ్నించిన వారు ఉన్నారు. పీఆర్పీ సమయంలో ఏదీ నా ఆధీనంలో లేదు. ఆనాడు తెలంగాణ మొత్తం తిరిగాను. హైదరాబాద్ మొదలు ఆదిలాబాద్ వరకు తిరిగాను. ఫలితం లేదు. కానీ ఈ సారి నేను ఒక బలమైన సామాజిక మార్పు కోసం ప్రయత్నం చేస్తాను. మాట్లాడుతాను మహా అయితే ఓడిపోతాం. ప్రాణాలు పోతాయి అంతకు మించి ఏమీ జరగదు. రాజకీయాల్లోకి వస్తుంటే దాలా మంది నువ్వు ఎలా నిలదొక్కుకుంటావో చూస్తామన్నారు. వాళ్లకి చెబుతున్నా మేము నడిటీ వెళ్తాం, దిబ్బ కొట్టి కొలది లేస్తాం తప్ప మడమ తిప్పే పరిస్థితే లేదు. రాజకీయాల్లో నిలదొక్కుకోవడం చాలా కష్టం. చందరంగంలో చాలా చిన్నపాటి విలువున్న పావుకి కూడు శక్తి ఉంటుంది. ప్రస్తుత రాజకీయ చదరంగం చూస్తే కనుచూపు మేర వరకు విస్తరించి ఉంది. అలాంటి చదరంగంలో జనసేన అనే చిన్న పావు ముందడుగు వేయాలంటే ఒకటికి వంద సార్లు ఆలోచించాలి. అనుభవం ఉన్న చాలా పెద్ద పెద్ద వారు కూర్చున్న రాజకీయాల్లో జనసేన లాంటి చిన్న పావు అడుగు చేయడమనేది ఎంతో సాహసోపితమైన నిర్ణయం. ప్రతి గడికీ ఎన్నో అడ్డంకులు, ఓటములు, చీత్కారాలు, మానసిక అత్యాచారాలు ఉంటాయి. అన్నింటికీ సిద్ధపడి రాజకీయాల్లోకి వచ్చాను. దెబ్బ తిన డానికి సిద్ధపడి వచ్చాను. పోరాటం చేస్తే తప్ప అడుగు ముందుకు చేయలేనని తెలుసు. అలాంటి పోరాటం కోసం అడుగు బయట పెట్టాం. ఏమీ లేదనుకున్న జనసేన కొన్ని వేల పంచాయితీల్లో విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ లో ఎంపీటీసీలు గెలిచాం. అది చాలా బలమైన మార్పు. జనసేన పార్టీకి ఎంపీటీసీ లాలూకు మొట్టమొదటి విజయపు రుచిని తెలంగాణ గడ్డ చూపింది. కంకర్ గౌడ్ నాయకత్వంలో పోటీ చేస్తామని కొంత మంది వస్తే కొన్ని బి ఫామ్‌లు ఇచ్చాం. ఆ రోజు ఈ నేల నాకు ధైర్యాన్నిచ్చింది. 2008లో తిరుపతిలో సభ పెడితే తెలంగాణ ఉమ్మడి జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి దాదాపు 10వేల మంది వచ్చారు. ఒక బలమైన మార్పుని ముందుకు తీసుకువెళ్లేందుకు ఉవలం బలమైన భావజాలం ఉంటేచాలని నిరూపించారు. ఒక తల్లి కన్నీరు పెడితే ఓదార్చే శక్తి చూకు గుండెల నిండా ఉంది. రాజకీయాలు నడపడానికి అది చాలు. గెలుపు ఓటముల కోసం వచ్చిన పార్టీ కాదు జనసిన ఒక మార్పు కోసం వచ్చిన సిన ఇది.

**సాటి మనిషి కన్నీరు తుడవలేని అధికారం ఎందుకు?**

2009 ఎన్నికల ప్రచారం సమయంలో ఆదిలాబాద్ లోని ఓ మారు మూల తండాలో ఓ తల్లి గుక్కెడు నీరు ఇప్పించమని అడిగింది. ఆ తర్వాత జరిగిన మీటింగ్ లో ఎదురుగా నీళ్ల బాటిల్ పెడితే నాకు ఆ తల్లి గుర్తుకు వచ్చింది. వారి దాహం తీర్చడానికి ఏం చేయగలవున్న ఆలోచన నన్ను దహించి వేసింది. నేను, కొద్ది మంది స్నేహితుల సహకారంతో బోరు వేయిస్తి ఆ గ్రామానికి దాహం తీరింది. ఆ రోజు నాకు ఒక్కటే అనిపించింది సాటి మనిషి కన్నీళ్లు తుడవలేని అధికారం, పరపతి ఎందుకు? పీఆర్పీ ఓటమి తర్వాత ఓ మార్పు కోసం వేసిన అడుగు ముందుకు వెళ్లలేక పోయామన్న ఆలోచన దహించి వేసింది. నాదైన పార్టీతో నేను నిలబడాలి అనుకున్నాను. దెబ్బ తిన్నా పర్వాలేదు ఓ ఆలయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నా. ఇన్ని దశాబ్దాలు పోరాడితే గాని తెలంగాణ సాకారం కాలేదు. సామాజిక న్యాయం అనే బలమైన నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఎంత సమయం పట్టినాసరే నా వంతు కృషి చేద్దామన్న లక్ష్యంతో జనసేన ప్రస్థానాన్ని మొదలు పెట్టాను.

**మొన్న మొన్నటి వరకు నా కులం నాకు తెలియదు**

జనసేన పార్టీ ప్రతిపాదించిన మూల సూత్రాలు కులాలను కలిపే ఆలోచనా విధానం, మతాల ప్రస్థావన లేని రాజకీయం, బాషలను గౌరవించే సంప్రదాయం, సంస్కృతులను కాపాడే సమాజం, ప్రాంతీయతని విస్మరించని జాతీయవాదం, అవినీతిపై రాజీలేని పోరాటం, పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్తానం. ఇవన్నీ ఏదో అనుకుని పెట్టినవి కాదు. క్షేత్ర స్థాయిలో తిరిగిన తర్వాత ఒక ఆలోచనతో పెట్టిన సూత్రాలివి. కులాలను కలిపి ఆలోచనా విధానంలో ఒక కులాన్ని బద్ధ శత్రువుగా చూడలేం. మన భారత దేశం చాలా క్లిష్టమైన సమాజం. ఇలాంటి సమాజంలో ఒక కుల ముంతా చెడ్డ వారు ఉంటారనలేము. చాలా మంది నేను మాట్లాడుతుంటే కులాల రొచ్చులో దిగుతున్నానని బాధ పడుతున్నారు. నేను కులాలను గౌరవించే వాడిని మాత్రమే. నాకు చాలా కాలం వరకు నా కులం ఏంటో తెలియదు. ఏ కులంలో పుట్టాలి, ఏ మతంలో, భాషలో పుట్టాలన వ్యవహారం మన అనుమతి తీసుకుని జరిగేది కాదు. కులం మన భారత దేశంలో అంతర్భాగం. దీన్ని దాటి వెళ్లలేం కానీ అర్థం చేసుకుంటూ ముందుకు తీసుకువెళ్లాలి. కులాల రొచ్చు గురించి మాట్లాడటం అంటే కులాలను రెచ్చగొట్టడం కాదు. శరీరంలో ఒక భాగానికి క్యాన్సర్ వస్తేనో, కుళ్లపోతనో వైద్యుడు కట్ చేయాలని చెబుతాడు. అలాగే సామాజిక రుగ్మం ఉంటే దాన్ని బయటకు చెప్పాలి. ఇక్కడ ఉన్న రొచ్చును కడగాలి అన్న ఉద్దేశ్యంతో కులాల గురించి మాట్లాడుతున్న నన్ను ఒక సోషల్ డాక్టర్ గానే స్వీకరించండి. జనసేన పార్టీలో రెడ్డి కులస్థులు ఉన్నారు. బీసీలు ఉన్నారు, మైనారిటీలు ఉన్నారు. క్రిష్టియన్ సోదరులు ఉన్నారు. నాకు కులాల గురించి ఎలాంటి పట్టింపులు లేవు. సామాజిక సత్యాన్ని అర్థం చేసుకుని ముందుకు వెళ్లాలన్నదే నా ఆలోచన.

**ఆలయాలపై దాడుల్ని ఖండిస్తే ఓట్లు పోతాయన్న భయం లేదు**

అలాగే మతాల ప్రస్తావన లేని రాజకీయం జరగాలని కోరుకుంటున్నాం ఆ దిలిగా అడుగులు ముందుకు వేస్తున్నాం. హిందువుల దేవాలయాలపై దాడులు జరిగినప్పుడు వాటి గురించి మాట్లాడుతున్నప్పుడు హిందువులకు మద్దతు ఇస్తున్నావనే వారికి నేను ఒక్కటి చెబుతున్నా, చర్చి మీద దాడి జరిగినప్పుడు నేను ఖండిస్తా. మసీదు మీద దాడి జరిగినప్పుడు ఖండిస్తా, దేవాలయం మీద దాడి జరిగినప్పుడు కూడా అలాగే ఖండిస్తా. దాన్ని వేరే కోణంలో చూడరాదు. దేవాలయాల మీద దాడిని ఖండిస్తే తప్పు, ఓట్లు పోతాయని నేను అనుకోను. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ మత స్వేచ్ఛ హక్కును కల్పించింది. ఇంకో మతాన్ని తిట్టే హక్కు ఎవరికీ లేదు. దానికి నేను కట్టుబడి ఉంటాను. భాషల్ని గౌరవించే సంప్రదాయం..

మా తెలంగాణ భాషల్నీ, యాసల్ని అగౌరవపరుస్తున్నారని ఇక్కడ ప్రజ లు ఎంత ఆత్మన్యూనతకు గురయ్యారో నాకు తెలుసు. నా రాజు గాకురా మా అన్నయ్య అని పాటలో మీకు ఆ విషయాన్ని చెప్పడానికి పెట్టాను. మిమ్మల్ని గౌరవిస్తాను అని చెప్పడానికి పెట్టాను. అలాగే బతుకమ్మ ఆడినా, బోనాలు ఎత్తినా అందులో మన సంస్కృతి ఉంటుంది దాన్ని పరిరక్షించుకోవాలి. అదే సమయంలో ప్రాంతీయత విస్మరించకూడదు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు చాలా మంది పెద్దలు అసలు మేము ఈ దశానికి చెందిన వారిపునా అని మాట్లాడారు. తెలంగాణ విడిపోయినప్పుడు అంత బాధ కలిగినా, ప్రాంతాన్ని, నేలను అవమానిస్తే కోపం వస్తుంది. అందుకే నాడు తెలంగాణ నాయకులతో ఏకీభవించాను. అయితే మన ప్రాంతాన్ని గౌరవించుకుంటూనే భరతమాతను గౌరవించుకోవాలి.

**నన్ను తిట్టిన వైసీపీ నాయకుల్ని శత్రువులుగా చూడడం లేదు**

ఇక బలమైన అభివృద్ధి కూడా అవసరం. అయితే అది పర్యావరణాన్ని పాడు చేసేదిగా ఉండకూడదు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకోవాలి. ఇవన్నీ భావితరాలను దృష్టిలో పెట్టుకుని ఒక బలమైన ఆలోచనతో పెట్టినవి. ఒక్క రోజులో జరగకపోక పోయినా సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు పోతున్నాం. రాజకీయాల్లో ప్రతి ఒక్కరు అడిగే విషయం ఇంకోటుంది. అదే వర్గ శత్రువుల్ని నిర్ధారించడం ఎలా? అది చాలా కష్ట సాధ్యమైన పని. భారత దేశ చరిత్రలో అంతకు మించి కష్ట సాధ్యమైన అంశం లేదు. కులాలన్నీ అంతగా మమేకమైపోయి. అయితే ఆంధ్రప్రదేశ్ లో ఒక కులం మా వర్గ శత్రువు అని డిక్లేర్ చేయడం వల్ల అభివృద్ధి దిగజారిపోయింది. రెండు కులాలు కొట్టుకుంటే అభివృద్ధి దిగజారిపోయింది. ఇది చాలా బాధా కరమైన విషయం. జనసేనకు మాత్రం దాష్టికం, దార్జన్యం, పేదరికం, అవినీతి, మౌలిక వసతులు లేని సమాజం వీటిని అడ్డుకుంటున్న వారంతా వర్గ శత్రువులే. రాజకీయాల్లో నాకు వ్యక్తుల మీద కోపం లేదు. ఆంధ్రాలో ఉన్న వైసీపీ నాయకులు నాకు శత్రువులు కాదు నాకు సైద్ధాంతిక శత్రుత్వం మినహా ఎవ్వరితో వ్యక్తిగత శత్రుత్వం లేదు. నన్ను తిట్టిన వారిని కూడా నేను శత్రువులుగా చూడను. ధైర్యంగా ఎదుర్కొంటాను.

**అప్పుడే తెలంగాణ ప్రజల నుంచి పిలుపు వచ్చిందని భావించా**

జనసేన పార్టీని స్థాపించిన తర్వాత తెలంగాణలో ఎందుకు తిరగలేదు అన్న అనుమానం ఉండొచ్చు, తెలంగాణ నేల మీద నాకున్న మమకారం అంతా ఇంతా కాదు. పోరాట స్ఫూర్తి ఉన్న నేల. రెండు సంవత్సరాల క్రితం నల్లమల అడవుల నుంచి శివ అనే 17 ఏళ్ల అబ్బాయి నా దగ్గరకు వచ్చాడు. పిలిచి ఏం కావాలి అని అడిగితే మాది నల్లమల్ల అక్కడ యురేనియం తవ్వకాలు జరుగుతున్నాయి. మా గ్రామాలు పోతున్నాయి. గ్రీన్ ట్రిబ్యునల్ కి ఫోన్ చేద్దామంటే నాకు ఇంగ్లీష్ రాదు. మేము ఏరాటం చేస్తున్నాం. మీవంతు సహకారం కోసం మీదగ్గరకు వచ్చాను అన్నాడు. ఆ కుర్రాడిని చూస్తే తెలంగాణ గొప్పతనం నాకు తెలిసి వచ్చింది. అతని పోరాటం నన్ను కదిలించింది. నాకు తెలంగాణ ప్రజల నుంచి పిలుపు వచ్చిందనిపించింది. అదే సమయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ వి.హనుమంతరావు గారు కలిశారు. ఆయనకు విషయం చెబితే ఆల్ పార్టీ మీటింగ్ పెడదామన్నారు. పెద్దలు కోదండ రామ్, పాశం యాదగిరి మిగతా పార్టీల నాయకులు వచ్చి రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ పెట్టారు. అక్కడ చెంచుల ప్రతినిధిగా వచ్చిన ఆ చిగుళ్ల మల్లిఖార్జున్ చెప్పిన మాటలు అమెరికాలో సియాఫ్ చీఫ్ మాటలు గుర్తుకొచ్చాయి. అతని మాటలు నన్ను కదిలించాయి.

# రోడ్లు వేయండి... సారూ..!

**వినతిపత్రం అందించిన పత్తికొండ నియోజకవర్గ జనసేన నాయకులు**

**పత్తికొండ (జనస్వరం) :** పత్తికొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు సీ.రాజశేఖర్ మద్దికేర గ్రామంలో పర్యటించడం జరిగింది. గ్రామంలో పలు సమస్యలు తెలుసుకొని, స్థానికంగా మద్దికేర ఎంపీడీఓని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీ వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ముఖ్యంగా రాంనగర్ వీధిలో సిసి రోడ్లు మురికి నీటి కాలువల వసతి లేక వర్షాల కారణంగా మురికి నీరు, వర్షపు నీరు రోడ్డుపైకి రావడం వలన కాలనీవాసులు నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందన్నారు. వర్షం నీటితో రోడ్డంతా బురదమయంగా మారుతోందని, కాలనీవాసులు వాహనాలు నడపడానికి కాలినడకన వెళ్లే వారికి చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. బైకులు స్కిట్ అయ్యి గుంతలో పడి దెబ్బలు తగులుతున్నాయి. కాలనీవాసులు మాట్లాడుతూ అధికారులకు తెలిపినా ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో రామ్ నగర్ కాలనీ వాసులతో కలిసి ధర్నాలు చేయాల్సి వస్తుందని తెలియజేశారు. అధికారుల వైఖరి ఎలా



ఉంది అంటే, కేవలం మట్టితో పైపైన వేసి రోడ్లను అలంకారంగా మార్చారని గ్రామ వాసులు కాలనీ వాసులు బాధను వ్యక్తం చేశారు. ఈ సమస్యను 15 రోజుల లోపల పరిష్కరించకపోతే మేము రోడ్లమీద కూర్చుంటావున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, అశోక్, అజయ్, రాజు, యుగంధర్, గోపి తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తా

## రైల్వే కోడూరు జనసేన నాయకులు



రైల్వే కోడూరు, (జనస్వరం) : రైల్వే కోడూర్ నియోజకవర్గంలో వి.వి .కండ్రిక పంచాయతీలోని "వినాయక నగర్" అనబడే ముప్పై కుటుంబాల గిరిజన గ్రామం కోడూరు పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆధునిక ఆధునిక నాగరికతకు, సమాజానికి దూరంగా వెలసినట్టు ఉండే ఈ గ్రామంలో ఎటు చూసిన గుడిసెలు తడికెలుతో దర్శనమిస్తుంది. గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి గురికాబడి సరైన మౌలిక సదుపాయాలు లేక వీటిపై పదే పదే సంబంధిత నాయకులు ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లిన ప్రయోజనం లేకపోయింది అని నిస్సహాయులుగా మిగిలిపోయి ఉన్నాం అని జనసేన నాయకులకు తమ గోడుని వెళ్ళబుచ్చారు. తమ సమస్యలను అధిగమించాలంటే తక్షణమే ప్రభుత్వం ఆ గ్రామానికి ప్రాథమిక మౌళిక సదుపాయాలు కల్పించాలని, ముఖ్యంగా అక్కడ ఆధార్ కార్డులు లేని అనేకమంది చిన్నారులు చదువులకి దూరంగా, ప్రభుత్వం ఇచ్చే అమ్మఒడి పథకానికి అనర్హులుగా, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలును ప్రభుత్వ ఆసుపత్రిలో చేపించుకోవాలన్న, అంగన్ వాడి కేంద్రాలలో ఆధార్ లేక పోషక విలువలు కలిగిన ఆహారంనీ తీసుకోవాలన్న, సిక్కోలు పార్వతి అనే మహిళ గర్భవతిగా చాలా ఇబ్బందులకు గురైతుంది. 65 సంవత్సరాల శనగ ఈశ్వరయ్యకు వృద్యాప పింఛన్ లేక, ఒక కాలుని కోల్పోయిన గిలకపాటి.శివ అనే వికలాంగుడుకి పింఛన్ లేక ఏదైనా ఆ గ్రామంలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతే రవాణా లేక, ఉన్న మట్టిరోడ్డు గతుకులు గుంతలమయై వేసిన త్రాగునీటి బోరు నుంచి సరిగ్గా నీరు రాక గ్రామప్రజలు అనేక కష్టాల సమ్మెల సుగుండంలో చిక్కుకొని ఉన్నారు. అని, మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి మీ పక్షాన నిలిచి మీ సమస్యకు పరిష్కారం దిశగా పోరాడి మీకు మంచి చేస్తాం అని జనసేన నాయకులు హామీ ఇచ్చినట్టు పత్రికాముఖంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మర్రిరెడ్డి ప్రసాద్, ఉత్తరా ది.శివకుమార్, మహేష్, నగిరిపాటి, సిరి యల. శివకుమార్, పురుషోత్తం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ వర్గాల దాడిలో గాయపడిన దళితులను పరామర్శా

శ్రీకాకుళం (జనస్వరం) : ఆమదాలవలస నియోజకవర్గంలోని బూర్జ మండలం సుంకరపేటలో ఇటీవల వైసీపీ వర్గాల దాడిలో గాయపడిన దళితులను పరామర్శించి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పేడాడ రామ్మోహన్ రావు ధైర్యం చెప్పారు. దళితుల మీద అధికార ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండిస్తూ, పోలీసు యంత్రాంగం తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రావుతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ బిల్లుల పెంపుపై త్వరలో ఉద్యమం

(రెండోపేజీ తరువాయి)

**తాడేపల్లి బాధితురాలికి ఈ రోజుకి న్యాయం జరగలేదు**



రాష్ట్రంలో మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లా అండ్ ఆర్డర్ సమస్య. మహిళలు, చిన్నారులపై లైగింక దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యమంత్రి నివసిస్తున్న తాడేపల్లికి కూతవేటు దూరంలో ఒక యువతిపై అఘాయిత్యం జరిగితే పోలీసులు ఇప్పటి వరకు నేరస్తులను పట్టుకోలేకపోయారు. దిశ చట్టం అంటున్నారు, యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని చెబుతున్నారు కానీ ఎక్కడా అఘాయిత్యాలు మాత్రం ఆగడం లేదు. దేశంలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే ఎక్కువ సీసీ కెమెరాలు ఉన్నాయని చెబుతున్నారు. ఆ సీసీ కెమెరాలు నేరస్తులను పట్టుకోవడానికి పనిచేయడం లేదు కానీ మనపై ఫైల్లు వేయడానికి మాత్రమే పనిచేస్తున్నాయి. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే మహిళ భద్రత కోసం బలమైన చట్టాలను తీసుకొస్తుంది. వాళ్ల సంరక్షణకు ఏ ప్రభుత్వం తీసుకోని చర్యలు తీసుకుంటుంది.

**ప్రకాశం నుంచే మహిళ కమిటీలు ప్రారంభం**

జనసేన పార్టీ స్థాపించినప్పుడే మహిళ సాధికారతకు పెద్దపీట వేయాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించుకున్నారు. అందుకే ప్రతి కమిటీ 30 శాతం మహిళలు ఉండేలా చూసుకోవాలని నాయకులకు పదేపదే చెప్పారు. జనసేన పార్టీలో వీర మహిళ విభాగం అనేది పారలల్ ఆర్గనైజేషన్. ఈ రోజు ఒంగోలు నుంచి మాట ఇస్తున్నాం ... ఒంగోలులో 50 డివిజన్లకు గాను ఒక్కొక్క డివిజన్‌కు ఒక్కొక్క మహిళను అధ్యకురాలుగా నియమించి మహిళ కమిటీలు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఒక్క మహిళ ఈ దుర్మార్గమైన పాలనను తరిమికొట్టడానికి కొంత సమయం కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీదేవి, కదిరి భవానీ, రాయపాటి అరుణ, వీర మహిళలు ప్రమీల, శిరీష తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీలోకి చేరికలు



జగ్గంపేట, (జనస్వరం) : మండలంలోని గోవింద పురం గ్రామంలో మంగళవారం వైసీపీ నుండి పలువురు యువకులు జనసేన పార్టీలోకి చేరారు. జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పాటంశెట్టి సురేష్ చంద్ర వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. వార్డ్ మెంబర్ గంపాన శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది పార్టీలో చేరారు. గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో జనసేన వనసంరక్షణ పేరుతో లక్ష నిమ్మ మొక్కలు పంపిణీ లక్ష్యంగా సూర్యచంద్ర తలపెట్టిన మొక్కల పంపిణీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇప్పటికే 77 ,800 మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని సూర్యచంద్ర తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వివిధ గ్రామాలలో మొక్కల పంపిణీ కార్యక్రమం స్థానిక జనసైనికులు ఉత్సాహంగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన మండల అధ్యక్షులు పాలిశెట్టి సతీష్, కిర్లంపూడి, గండేపల్లి, గోకవరం మండలాల అధ్యక్షులు పులిసి అయిరాజ్, గోన శివరామకృష్ణ ఉంగరాల మణిరత్నంల ఆధ్వర్యంలో గోవింద పురానికి చెందిన తుమ్మల ఫణీంద్ర, స్వామి, మనోజ్, సతీష్, సమ్మెటప్రసాద్, కొల్లి వీరబాబు, పలు కుటుంబాల సమేతంగా జనసేనలో చేరారు. నియోజకవర్గ నాయకులు గుత్తుల గంగాధర్, అల్లం శ్రీనివాస్, మొగిలి గంగాధర్, బీడీల రాజుబాబు, శ్రీను, దుర్గాప్రసాద్ ఆదినారాయణ పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు పింఛన్లు తీసివేతపై గిరిజనుల్లో ఆందోళన

## అరకు జనసేన నాయకులు మాదాల శ్రీరాములు

అరకు (జనస్వరం) : జనసేన పార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు మాట్లాడుతూ రేషన్ కార్డు పింఛన్లు తొలగింపు పై గిరిజనులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రజల పట్ల గంటకో మాట పూటకో మాటగా గిరిజనుల జీవోల మీద, చట్టాల మీద, కులాల మీద ప్రభుత్వా తీరుతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు ఏ క్షణం తొలగిస్తారో బిక్కు బిక్కుమంటున్న గిరిజనులు ఇప్పటికే నిత్యావసర సరుకుల రేట్లతో సతమతమవుతున్నారు. సర్వేల పేరుతో, జీవోల పేరుతో, భూముల పేరుతో రేషన్ కార్డులు మరియు పింఛన్లు తీసేస్తున్నారు. తొలగించిన ఫించన్లు, రేషన్ కార్డులు వెంటనే మంజూరుచేయ్యాలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతంత మాత్రంగా బతికే గిరిజనులకు చెత్తపన్ను, ఇంటిపన్ను వెంటనే రద్దుచేయాలని కోరారు. ప్రభుత్వ తీరు మార్చుకోవాలని లేని పక్షాన జనసేనపార్టీ పార్టీ తరుపున భారీ ఉద్యమం చేస్తామని తెలిపారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ – వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl